క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ములుగు రూరల్: మల్లంపల్లి మండలం మాన్ సింగ్‌తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల బోధనకు ఇన్‌స్ట్రక్టర్ -01, ఆయా- 01 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ వజ్జ తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్‌కు అర్హత ఇంటర్మీడియట్, ఆయా 7వ తరగతి పూర్తి చేసి ఉండాలని అన్నారు. 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ నెల 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని అన్నారు. దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయంలో స్వీకరించబడతాయని తెలిపారు.

కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక



మంగపేట : మండలంలోని చుంచుపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం గ్రామకమిటీ కమిటీ ఎన్నిక పార్టీ మండల, జిల్లా అధ్యక్షురాలు శానం నిర్మల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య పర్యవేక్షణలో గ్రామకమిటీ ఎన్నికున్నారు. గ్రామకమిటీ అధ్యక్షురాలుగా కుర్సం నారక్క, ప్రధాన కార్యదర్శిగా సౌజన్య, ఉపాధ్యక్షురాలు నాగమణి, సభ్యులుగా చంద్రకళ, జయమ్మ, బూతం దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్నివిదాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సీతక్క స్పూర్తిగా మహిళలు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడాలన్నారు. మాజీ సర్పంచ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ కోరం అబ్బయ్య, కుర్సం నర్సింహారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌తాడ్వాయి : మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా గడ్డి శ్రీనివాస్ బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఉపాధ్యాయులు, ఎమ్మార్సీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మం డలంలోని పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక





అధ్యక్ష,కార్యదర్శులుగా సతీశ్, బాలసంధ్య

వాజేడు : పీఆర్‌టీయూ మండల కమిటీని మండలంలోని లక్ష్మీపురంలో బుధవారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, రామన్న నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కరుటూరి సతీశ్, ప్రధాన కార్యదర్శిగా బాల సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్, రామన్న నాయక్ మాట్లాడుతూ ఎన్నికైన వారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘాన్ని బలోపేతం చేస్తారన్నారు. కార్యక్రమంలో రమేష్, దేవ కరుణ, లక్ష్మి తదితరులున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు



వాజేడు: రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కచ్చా ఇల్లు కూలింది. చింతూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన యాలం దేవయానికి చెందిన ఇల్లు వర్షాలకు నానడంతో మంగళవారం రాత్రి కూలింది. సుమారు రూ.30 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అశోక్ తెలిపాడు.

సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం: డైలీవేజ్ వర్కర్ల సమస్యలను తీర్చాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు వావిలాల స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డైలీవేజ్ వర్కర్ల సమ్మెకు మద్దతు పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. 212 జీఓను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరికి పర్మనెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జాషువా, నాగరాణి, సూర్యతేజ, నాగలక్ష్మీ, కమల, నర్సయ్య, పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- డ్రెయినేజీలు లేక రోడ్లపైనే మురుగు నీరు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. రోడ్లపై వర్షపు నీరు నిలిచి గుంతలమయంగా మారుతున్నాయి. సైడ్ డ్రెయినేజీలు లేక రోడ్లపై నీరు చేరి మురుగుగా మారుతోంది. మంత్రి సీతక్క చొరవతో గ్రామాల్లో చాలా వరకు సీసీ రోడ్ల నిర్మించారు. ఇంకా గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణాలపై ప్రభుత్వ పాలకులు దృష్టి సారించాల్సి ఉంది.

రోడ్లపై పారుతున్న మురుగు నీరు

అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ డ్రెయినేజీలు లేకపోవడంతో ప్రజలు ఇంటి అవసరాల కోసం వాడుకుంటున్న నీళ్లు రోడ్లపై నుంచి పారడంతో మురుగుగా ఏర్పడుతుంది. కాలినడకన నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల పక్క ఇంటి ఎదుట నీళ్లు నిలిచిదోమలు, ఈగలు వ్యాపించడంతో వాటి బాధను తట్టుకోలేక పోతున్నామని వాపోతున్నారు. తాడ్వాయిలోని వీధి రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షాల వరదకు రోడ్డు గుంతలమయంగా తయారైంది. పచ్చిమొక్కలతో రోడ్డు కనిపించకుండా ఉంది. రాత్రి వేళలో ఈరోడ్డు గుండా వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. మండల కేంద్రంలోని రోడ్లు ఎలా ఉంటే ఎలా అని విధి ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

రోడ్డు పక్కన మురుగు



గడ్డిని తలపిస్తున్న అంతర్గత రోడ్డు

మండలంలోని కాల్వపల్లిలో గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు డ్రైయినేజీ లేకపోవడంతో ఓ ఇంటి ఎదుట రోడ్డు పక్కనే నీరు మురుగు ఏర్పడింది. బయటకు నీళ్లు వెళ్లే వీలు లేకపోవడంతో నీరు నిలిచి దుర్వాసన వ్యాపిస్తోంది. మురుగు నీళ్లలో దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉంది. అసలే సీజనల్ వ్యాధుల కాలం మురుగు నీటితో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. గ్రామపంచాయతీల్లో నిధుల కొరతతో పంచాయతీ అధికారులు కనీసం రోడ్ల పక్కన నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.

డ్రెయినేజీ లేక ఇబ్బందులు

తాడ్వాయిలోని ఇర్ప సారంగపాణి వీధిలో మూడేళ్ల క్రితం సీసీ రోడ్డు నిర్మించారు. కానీ డ్రెయినేజీ నిర్మించకపోవడంతో ఇంటి అవసరాలకు వినియోగించిన నీళ్లు సీసీ రోడ్డు పక్కన నుంచి వెళ్తున్నాయి. ఇంటి ముందు నుంచి మురుగు నీళ్లు వెళ్లడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డు పక్కన



కాల్వపల్లిలో రోడ్డు పక్కన చేరిన మురుగు నీరు

ఇంటి ఎదుట నుంచి నీళ్లు పోవడంతో ఘర్షణలు కూడా చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలి



మా వీధి రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షాల వరదకు రోడ్డు గుంతలమయంగా మారింది. సీసీ రోడ్డు నిర్మించాలని పలు గ్రామసభలో, మండల పరిషత్ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

– చెవుగాని రఘుబాబు, తాడ్వాయి

ఎస్ఎన్ఎస్‌పీఏను వినియోగించుకోవాలి

మంగపేట: ఆనెల 18 నుంచి పీహెచ్‌సీలో ప్రారంభం కానున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్‌పీఏ) కార్యక్రమాన్ని పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు సద్వినియోగించుకోవాలి చుంచుపలి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలకు ఎస్ఎన్ఎస్‌పీఏ కార్యక్రమంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 18న గైనకాలజిస్ట్, 20న చిన్న పిల్లల వైద్యులు, 24న జనరల్ మెడిసిన్, 30న చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులు వస్తారన్నారు. ఆయా రోజుల్లో ప్రజలు వారి వైద్య సేవలను పొందేందుకు ఆయా గ్రామాల నుంచి పీఎెచ్‌సీకి పంపించాలని సూచించారు.

పాలాయిగూడెంలో వైద్యశిబిరం

వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రతలు తప్పక పాటించాలని



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి యమున

చుంచుపలి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని పాలాయిగూడెంలో వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 47 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

ఏటూరునాగారం: మరుగుదొడ్లు లేని వారు నిర్మించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మరుగుదొడ్లను నిర్మించుకొని జబ్బులను దూరం చేసుకోవాలన్నారు. రోడ్ల వెంట చెత్తాచెదారం వేయకుండా చెత్త బండి వచ్చినప్పుడు వేయాలని, పొడి, తడి చెత్త వేరు చేసి వేయాలన్నారు. వ్యర్థాలను కంపోస్టు ఎరువు తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, నాయకులు వలియాబీ, సలీం, సుదాకర్, వెంకన్న, మినాజ్, రాంబాబు, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



వెంకటాపురం (ఎం): ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



వాజేడు: విశ్వకర్మ జెండాను ఆవిష్కరిస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

వెంకటాపురం(ఎం): భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మండలంలోని నల్లగుంట శ్రీసీతారామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోని భగవాన్ విశ్వకర్మ భగవాన్‌కి ఆలయ అర్చకులు ముడుంబై వంశీకృష్ణమాచార్యులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో మానవుడు చేసే ప్రతి పని ముట్టు విశ్వకర్మ భగవాన్ ప్రసాదించినవేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు సకినపెల్లి పెద్దనర్సయ్య, అధ్యక్షుడు గుగ్గిల్ల రమణయ్య పాల్గొన్నారు.

విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలి

వాజేడు : విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐదు రంగుల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సనత్ కుమారచారి, షణ్ముకాచారి, వినోద్, శ్రీను, సీతారామ రాజు, పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కట్ల రాజు, శివ, శ్రీనివాస్, రామకృష్ణ, సత్యనారాయణ, బ్రహ్మం పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



ములుగు రూరల్ : రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ఏటూరునాగారం : కేక్ కట్ చేస్తున్న నాయకులు



వాజేడు: పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ శ్రేణులు

ములుగు రూరల్ : జిల్లాలో బుధవారం బారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ములుగులోని హోటల్ రాయల్ ప్లాజా లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు ధర్మారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోదీ పుట్టిన రోజు నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా కన్వీనర్ రమేష్, అధ్యక్షుడు సిరికొండ బలరామ్, రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, కృష్ణవేణి,రవీంద్రచారి, వెంకట్, రాజానాయక్, స్వరూప తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతి బాబు ఆధ్వర్యంలో రోగులను పండ్లు పంపిణీ చేశారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినుకోలు చక్రవర్తి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా బుచ్చయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండే పల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, ములుగు జిల్లా కార్యదర్శి ఇక మహాలక్ష్మీ, మండల మహిళా అధ్యక్షురాలు పలక గంగ, నాయకులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు స్వీట్లను పంచి పెట్టారు. వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు.

వెంకటాపురం(ఎం) : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్‌తో కలిసి బీజేపీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సంక్షిప్త సమాచారం

ఉత్సాహంతో విద్యలో రాణించాలి

ఏటూరునాగారం: నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులు నూతన ఉత్సాహంతో విద్యలో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్లు జూనియర్లకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కారక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. నవీన్ పాల్గొని మాట్లాడారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో.. ఒకరికి గాయాలు

వాజేడు : మండలంలోని పుసూరు గ్రామ సమీపంలో బుధవారం ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్రవాహనదారుడికి గాయాలయ్యాయి. పూసూరు నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ తోలెం కిషన్ వాజేడుకు వస్తున్నాడు. వాజేడు నుంచి ఎదురుగా వస్తున్న ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో కిషన్‌కు గాయాలు కాగా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

జ్వరంతో వ్యక్తి మృతి

వాజేడు : మండల కేంద్రంలోని జంగాలపల్లికి చెందిన తిమ్మాపురం రవితేజ(30) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ఒక ఆస్పత్రిలో జ్వరంతో చికిత్స పొందుతూ మంగళవారం రా త్రి మృతి చెందాడు. జంగాలపల్లికి చెందిన రవితేజ పది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. స్థానికంగా వైద్యం చేసినప్పటికీ తగ్గక పోవడంతో విజయవాడకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవార రాత్రి మృతి చెందాడు. రవితేజకు కామెర్లు ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. రవితేజకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పరామర్శ

ములుగు రూరల్ : మండలంలోని పొట్లాపూర్‌కు చెందిన గాదం రాధిక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఈ మేరకు రాధిక చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్‌రెడ్డి, భూక్య మురళి, కోగిల మహేష్, మహేష్, సమ్మయ్య, సాగర్, రాజాహుస్సేన్, కొమురయ్య, ఉన్నారు.

వాడవాడలా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ డాక్టర్ శబరీష్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాలు ఎగు రవేశారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, డీపీవో దేవరాజ్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సీఐలు, ఎస్సైలు, ఆయా పార్టీల నా యకులు,కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



ములుగు రూరల్ : జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు రూరల్ : పోలీసులచే గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ డాక్టర్ శబరీష్



ములుగు రూరల్ : మాట్లాడుతున్న డీఈఓ సిద్ధార్థరెడ్డి



ఏటూరునాగారం జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా



గోవిందరావుపేట : జెండాకు వందనం చేస్తున్న సీఐ దయాకర్



వాజేడు: ఎంఈఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంఈఓ



వెంకటాపురం(కె) : జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్



కన్నాయిగూడెం : వల్లభాయిపటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు



వెంకటాపురం(ఎం) : జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ గిరిబాబు



తాడ్వాయిలో : విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

సీసీ రోడ్లకు శంకుస్థాపన

వాజేడు: మండల పరిధిలోని చింతూరు గ్రామ పంచాయతీలో బుధవారం కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి రూ.50 లక్షలను అభివృద్ధి పనులకు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో బంధం కృష్ణ, గుద్దేటి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విక్రాంత్

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT JS BHUPALPALLY.
O.S. No. 245 of 2023

Between:
KUSUMA CHANDRA SHEKAR ... Plaintiff
And
Naragoni Ravinder & another .. Defendants

To,
1. Naragoni Ravinder, S/o Rajamallu, 48 Yrs, Occ: Business, Cell: 9866647578
2. Naragoni Shobha Rani, W/o Ravinder, 40 Yrs, Occ: Household, Both are R/o H.No. 7-43, Reddy Colony, Js Bhupalpally, Cell: 8790227578 Defendants.

NOTICE

Whereas the above named Plaintiff have filed a suit for a suit for recovery of amount of Rs. 7,98,000/- against you. The said case is posted on 11-11-2025 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hareby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.
"By order of the court"

Sd/- K.V.L.N HARI BABU, M.A., LL.B.
Advocate
Flat No. 403, CRK's, Manthani Pride Apartment, T.C Katta, Godavari Road, Manthani, Dist. Peddapalli. Cell: 9014222255

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేశ్

ఏటూరునాగారం : విద్యార్థులు మా దక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడిచి ఉజ్వల భ విష్యత్‌కు అడుగులు వేసుకోవాలని ఏటూరునాగారం ట్రైనీ ఎస్సై నరేశ్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల దుష్పరిమాణాలను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. డ్రగ్స్‌కు బానిసైన వారి వివరాలను పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, పీహెచ్‌సీ వైద్యులు సుమలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.